# అంబేద్కర్ ఓ అద్భుతం

## 'బీసీ నోట్' పుస్తకావిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో అంబేద్కర్ ఓ అద్భుతమని, ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం ఎన్నో దేశా లకు ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీ ఛాంబర్ లో ఈరోజు మధ్యాహ్నం బీసీ కమిషన్ తొలి చైర్మన్ బిఎస్ రాములు భారత రాజ్యాంగం, ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్ ప్రస్థావన పేరుతో రాసిన 'బీసీ నోట్' పుస్తకావిష్కరణను సిఎం రేవంత్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సామాజిక వర్గానికి, కులానికి ప్రాతినిధ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి

మిగతా 2లో

## రోడ్డు నిర్మాణ పనులు గాలికి

### వదిలేసిన అధికారులు, స్థానిక కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ డివిజన్‌లోని విష్ణు నగర్ కాలనీలో వారం పది రోజుల కింద రోడ్డు నిర్మాణం చేస్తామని పాత సీసీ రోడ్డును పగలగొట్టి నూతన సీసీ రోడ్డు వేస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టకుండా గాలికి వదిలేసారు. రోడ్డు నిర్మాణ పనులు సాంక్షన్ అయ్యి చాలా రోజులు అవుతున్న ఇప్పటివరకు నూతన రోడ్డు పనులను ప్రారంభించలేదని స్థానికులు ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ స్థానిక ప్రజలు ఆరోపించారు. వాహనదారులు అటువైపు వెళుతున్న ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై బిఆర్ఎస్ నిరసన



కాప్రా, మేజర్‌న్యూస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పార్టీ ఎమ్మెల్యే లు శుక్రవారం అందరూ వివిధ ప్రాంతాల నుండి అసెంబ్లీ వద్ద కు చేరుకొని డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మేఘరాజ్ భవన్ ఖాళీ స్థలంలో అంగన్‌వాడి-జిమ్ కేంద్రాన్ని నిర్మించాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఇసామియాబజార్ ప్రాంతంలోని మేఘరాజ్ భవన్‌వద్ద గత చాలా ఏళ్లుగా ఖాళీగానున్న స్థలంను వివిధ పార్టీల నేతలు పార్టీ కార్యాలయా లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ఖాళీ స్థలంను ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు గ్రౌండ్ ఫ్లోర్‌లో అంగన్‌వాడి కేంద్రాన్ని, మొదటి అంతస్థులో మహిళా భవన్‌ను నిర్మించి, అందులో మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాను ఏర్పాటు చేయాలని,రెండవ అంతస్థులో యువకులకోసం ప్రత్యేకంగా జిమ్‌ను నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరమ్ కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కాకు,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌లను తగిన చొరవ తీసుకోవాలన్నారు. ఈ స్థలం ప్రభుత్వానిదా, లేక ప్రైవేట్ వారిదా నాంపల్లి మండల అధికారులు సమగ్ర సర్వే నిర్వహించాలని, ఒకవేళ ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదే అయితే, ఈ ఖాళీ స్థలంలో అంగన్‌వాడి కేంద్రం,స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రం,జిమ్ కేంద్రాలను నిర్మిస్తే, స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఈ స్థలంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని బద్దం సతీష్‌గౌడ్ జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## వాలెంటైన్స్ డే ను అడ్డుకుంటాం

- స్వదేశీ విలువల పరిరక్షణకు కృషి
- విదేశీ సంస్కృతిని బహిష్కరిద్దాం
- వాలంటైన్స్ డే గ్రీటింగ్స్‌ను దహనం చేస్తాం
- నకిలీ ప్రేమను వ్యతిరేకించి తీరుతాం
- భజరంగ్ దళ్ హెచ్చరిక
- పుల్వామా అమర జవాన్లకు నివాళి అర్పిస్తాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటైన్స్ డే ను అడ్డుకొని తీరుతామని బజరంగ్ దళ్ హెచ్చరించింది. విదేశీ విష సంస్కృతిని విడనాడి భారతీయ విలువలు, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షిద్దామని పేర్కొంది. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే ను బహిష్కరించాలని డిమాండ్ చేసింది. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించి, విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని యువతకు బజరంగ్ దళ్ సూచించింది. దేశం కోసం.. ధర్మం కోసం పరితపించేలా ప్రతి ఒక్కరూ జాతీయ భావాలు అలవర్చుకోవాలని విశ్వహిందూ పరిషత్ ()తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు సూచించారు. వాలెంటైన్స్ డే ను నిరసిస్తూ శుక్రవారం భాగ్యనగర్‌లోని

మిగతా 2లో

# వైదేహినగర్‌లో ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

- ప్రతి నెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నాం
- వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయి స్థలి సంయుక్త ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంగణంలో శ్రీ నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో కాలనీ వాసులు, సాయిబాబా భక్తులు, జిహెచ్ఎంసి కార్మికులు, జలమండలి సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో పాల్గొన్నవారికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని, 65 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. తమకు సహకరించిన శ్రీ నేత్రాలయ ఆసుపత్రి మార్కెటింగ్ డైరెక్టర్ రాము, కంటి వైద్యులు రాకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి స్థలి ఆలయ కమిటి సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, పూజారి అరుణ్, అసోసియేషన్ నాయకులు నాగరాజు, రాజేందర్‌రెడ్డి, మూర్తి, ప్రసాద్, వేణుగోపాల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# జహీరాబాద్ పార్లమెంట్ బరిలో ఇందిరా రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జువ్వాడి ఇందిరా రావు జహీరాబాద్ పార్లమెంటు బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ గాంధీభవన్లో తన దరఖాస్తును అందజేశారు. తాను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్న.. లేకున్నా పార్టీ జెండాను వీడలేదని తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకురాలుగా ప్రారంభమైన తన రాజకీయ జీవితం, పార్టీలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, కార్యదర్శి, నియోజకవర్గాల ఇన్చార్జిగా ఎన్నో రాజకీయ పదవులు నిర్వహించాననీ గుర్తు చేశారు. ఓ మహిళా నేతగా తన భర్త సహకారంతో సోనియమ్మ, రాహుల్ గాంధీల పై ఉన్న నమ్మకంతో ఇన్నాళ్లుగా పార్టీకి సేవ చేస్తూ వస్తున్నానని వెల్లడించారు.అన్ని అర్హతలు ఉన్న తనకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ స్థానాన్ని కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిచి వస్తానని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం తన సొంత ఆస్తులను అమ్మి కార్యకర్తలకు అండగా నిలిచిన విషయం రాష్ట్ర అగ్రనేతలందరికీ తెలుసుని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పిసిసి పెద్దలను కోరానని తెలిపారు.ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో అవకాశం కల్పిస్తామని అధిష్టానం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా చమర్చిన కళ్ళతో గుర్తు చేశారు. పార్టీలో సీనియర్ మహిళా నేతగా ఉన్న తనకు అధిష్టానం అండగా నిలవాలని ఇందిరా రావు విజ్ఞప్తి చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ సిటీల అభివృద్ధికి ప్రణాళికలు తప్పనిసరి

## - ఎన్ఏఆర్ఈడీసీవో అధ్యక్షుడు హరిబాబు

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రీన్ ఫీల్డ్ సిటీలు అభివృద్ధి చేయడానికి 'ఆల్ ఇండియా మాస్టర్ ప్లాన్స్' 'ఆల్ ఇండియా స్టేట్ ప్లాన్స్' తప్పనిసరని ఎన్ఏఆర్ఈడీసీవో అధ్యక్షుడు జీ హరి బాబు తెలిపారు. 16వ నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఎన్ఏఆర్ఈడీసీవో) నేషనల్ కన్వెన్షన్ 'పారదర్శకతతో విశ్వాసాన్ని పెంపొందించడం, మార్గం 2047' అనే అంశంపై రెండు రోజుల సమావేశం ఇటీవల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సమయానికి భారతదేశానికి ఈ ప్రణాళికలు అవసరమన్నారు. భారతీయ రియల్ ఎస్టేట్, నిర్మాణ పరిశ్రమ వృద్ధికి ఇవి ప్రాథమిక అవసరమని స్పష్టం చేశారు. ఈ వ్యూహాత్మక విధానం సరసమైన గృహ అవకాశాలను సులభతరం చేయడం 'అందరికీ హౌసింగ్' అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించే విశాల దృక్పథాన్ని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఏఆర్ఈడీసీవో చైర్మన్ డాక్టర్ నిరంజన్ హీరానందని మాట్లాడుతూ భారతదేశంలో 'అద్దె గృహాల విధానం' ఆమోదించాలన్నారు. ప్రతిపాదిత రెంటల్ హౌసింగ్ పాలసీలో, కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల వంటి సంస్థలు, ఆర్బీఐతో సహా ఆర్థిక సంస్థలు ప్రతిపాదనను ఫలవంతం చేయడానికి దోహదం చేయగలవన్నారు. 50 శాతం జనాభా అద్దె గృహాలను ఇష్టపడే యూఎస్ఏ వంటి విజయవంతమైన మోడల్ల నుంచి నేర్చుకోవడంపై దృష్టి పెట్టారన్నారు.

# గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ సంతకాల సేకరణ చేపట్టిన తెలంగాణ భజరంగ్ సేన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃబజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గురువారం గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ ఉప్పర్‌పల్లి సాయిబాబా దేవాలయం ప్రాంతంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,సంఘం ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా,ఆలయ కమిటీ చైర్మన్ ఏ.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓ అద్భుతం

**మొదటి పేజీ తరువాయి :**అమలు జరిపితే అన్ని ప్రాంతాలకు, కులాలకు, వర్గాలకు సంబంధించిన వారికి అవకాశాలు అందుతాయని, తద్వారా ఆయా సామాజిక వర్గాల్లో, కులాల్లో ఒక స్ఫూర్తి, ఉత్తేజంతోపాటు వారి ప్రాతినిధ్యం పెరుగుతుందని, తద్వారా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో, ఆచరణలోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కులగణనపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ దేశవ్యాప్తంగా ఓబిసి రిజర్వేషన్ల అమలుకై భారతీయ ఓబిసి సమాఖ్య చేస్తున్న ఉద్యమానికి మద్దతు కావాలని భారతీయ ఓబిసీ సమాఖ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు, కె.కోటేశ్వర్ రావు, పుస్తక రచయిత, ఓబిసి సమాఖ్య గౌరవ అధ్యక్షులు బిఎస్ రాములు కోరారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఓబిసి సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, రాష్ట్ర సభ్యులు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ పుస్తకాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, కోమటిరెడ్డి వెంకరెడ్డిలకు ప్రత్యేకంగా భారతీయ ఓబిసి సమాఖ్య సభ్యులు అందచేశారు. అలాగే మిగిలిన అందరి శాసనసభ్యులకు, ప్రభుత్వ అధికారులకు ఉచితంగా అందించారు.

# వాలెంటైన్స్ డే ను అడ్డుకుంటాం

**మొదటి పేజీ తరువాయి :**

బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బజరంగ్ దళ్ నేతలు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పండరినాథ్ గారు, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు , ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మాట్లాడారు. విదేశీ మత్తు వీడి, భారతీయ జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలన్నారు. ప్రపంచం మొత్తం భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తోందని.. కానీ, కార్పొరేట్ దుష్టశక్తులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు ఈ దేశ సంస్కృతిపై దండయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. విదేశీ శక్తులతో కుమ్మక్కైన కార్పొరేట్ వ్యక్తులు వాలంటైన్స్ డే ను ప్రమోట్ చేస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. బజరంగ్ దళ్ ప్రేమకు వ్యతిరేకం కాదని.. ప్రేమ పేరుతో సాగుతున్న విచ్చలవిడితనాన్ని, కల్తీ ప్రేమను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. సీతారాముల ప్రేమను ఆదర్శంగా తీసుకొని యువత ఆదర్శ జీవితం కొనసాగించాలని వారు సూచించారు. ప్రేమికుల రోజును అడ్డుకుంటామని, పార్కులు.. హోటళ్లు.. విహార స్థలాలు.. రకరకాల ప్రదేశాల్లో సంచరించే కల్తీ ప్రేమికులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రేమ ముసుగులో సాగే తంతును అడ్డుకొని తీరుతామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బజరంగ్ దళ్ విజయం సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా 2019, ఫిబ్రవరి 14 న పుల్వామాలో జరిగిన ఘటన ఆధారంగా ఆ రోజు వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలిగేలా ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని.. అమరవీరుల సంస్కరణ దినం అని వారు అభివర్ణించారు. ఈ సమావేశంలో బజరంగ్ దళ్ రాష్ట్ర సహ సంయోజక్ శ్రీ వెంకట్ , విశ్వహిందూ పరిషత్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ధీరజ్, గ్రేటర్ హైదరాబాద్ బజరంగ్ దళ్ నాయకులు అఖిల్, రాహుల్, చైతన్య, సుమంత్, అభిషేక్, గణేష్, రాకేష్, పవన్, నందకిషోర్, మహేష్, శ్రీకాంత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధృవీకరణ కార్యక్రమం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : గృహ జ్యోతి పథకం కోసం మీరు ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధృవీకరణ కార్యక్రమం మా సిబ్బంది ద్వారా జరుగుతుందని అధికారులు జీడిమెట్ల డి.ఇ. నర్సింహా రెడ్డి, జీడిమెట్ల ఏ.డి.ఇ. బాలకృష్ణ, ప్రగతి నగర్ ఏ.ఇ. సమ్మయ్యలు తెలియజేశారు. ప్రజాపాలన దరఖాస్తు రసీదు, ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ ను సిబ్బందికి అందజేయాలనీ, దీని కొరకు స్పెషల్ గా కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగిందని తెలిపారు. నిజాంపేట్ మునిసిపల్ ఆఫీస్, అలీప్ కరెంటు ఆఫీస్, ఇందిరమ్మ కాలనీ బౌరంపేట్ నందు మూడు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

# చంపాపేట్ డివిజన్‌లో వికసిత్ భారత సంకల్ప యాత్ర రిజిస్ట్రేషన్‌లు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చంపాపేట్ డివిజన్లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని ప్రజలకు చేరవేసేందుకు ఉద్దేశించించిన వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర పథకాల లబ్ధిదారులను ఈ సంకల్ప యాత్రలో భాగస్వాములు చేయడంతోపాటుగా.. అన్ని అర్హతలున్నా పథకాలలో లబ్ధి పొందని వారికోసం రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రచార రథంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని లైవ్ లో వీక్షించాము. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించడంతో పాటు అర్హులందరికీ కేంద్ర పథకాలు అందేలా చేయడమే ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వపథకాలు అర్హులందరికీ అందేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు యోగి రాజ్, అనిల్, పాశం శ్రీశైలం, రాంపురం శ్రీనివాస్, గాజుల శేఖర్, శ్రీనివాస్ నాయుడు, శ్రీధర్, సాయి ప్రసాద్, శ్రీకాంత్, సుమిత్ సింగ్, వినోద్, అంజి, సాయి జి.ఎస్.కె మరియు తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి ఇంజినీరింగ్ కాలేజీకి లభించిన స్వయంప్రతిపత్తి హోదా..

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : నాగోల్, కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజ్ కి స్వయంప్రతిపత్తి హోదా దక్కింది. యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ 2024, ఫిబ్రవరి, 8న ఈ హోదాను పీఈసీకి అందించింది. ఈ హోదా . . 2024-25 నుంచి వర్తిస్తుందనీ, అలాగే ఇది వచ్చే 10 సంవత్సరాల పాటు చెల్లుతుందని కాలేజీ యాజమాన్యం చెబుతోంది. ఈ సందర్భంగా పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్చైర్మన్ శ్రీ మల్కా కొమరయ్య, సీఈఓ మల్కా యశస్వి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎం. నవీన్ కుమార్, కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. బి. రాజు ఇంతటి గొప్ప హోదాను సాధించేందుకుతమ సహాయ సహకారాలు అందించిన భాగస్వాములందరికీ శుభాకాంక్షలు మరియు అభినందనలుతెలిపారు. చైర్మన్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ.. పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ గత 30 ఏళ్లుగా విద్యారంగంలో అగ్రగామిగా నిలుస్తూ.. విలువలతో కూడిన విద్యను అందిస్తోంది. ఐదు ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, 13 పల్లవి స్కూల్స్, ఇంజినీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలతో మేమెప్పుడూ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పల్లవి ఇంజినీరింగ్ కాలేజీ కి ఇప్పుడు స్వయంప్రతిపత్తి హోదా రావడం ఎంతో ఆనందంగా ఉంది. దానికి కాలేజీ టీమ్ బాగా శ్రమించింది. మొత్తం 11 బ్యాచ్‌ల విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టా అందుకుని ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ప్రతి ఏడాది 180 మంది విద్యార్థుల్లో దాదాపు 140కి పైగా విద్యార్థులకు



క్యాంపస్ ప్లేస్మెంట్ అందిస్తున్నామని గొప్పగా చెప్పగలుగుతున్నామని అన్నారు. భవిష్యత్ లో ఎన్బీఏ ద్వారా గుర్తింపు తెచ్చుకునేందుకు బాగా కృషి చేస్తున్నామని, 2024-25 లోపే పల్లవి యూనివర్సిటీని తయారు చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని కాలేజీ యాజమాన్యం చెబుతోంది. ప్రస్తుతం స్వయంప్రతిపత్తి హోదా సాధించడంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన ప్లేస్మెంట్‌డైరెక్టర్ శ్రీమతి కె. సుమేధా రమేష్, ఏఓ శ్రీధర్, మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ ఎం. రాజేందర్ రెడ్డి, అన్ని డిపార్ట్మెంట్ హెడ్స్, సిబ్బందికి చైర్మన్ మల్కా కొమరయ్య హృదయపూర్వక శుభాకాంక్షలుతెలిపారు.

# ఎతిహాద్ ఎయిర్వేస్ చెన్నై సూపర్ కింగ్స్‌కు అధికారిక స్పాన్సర్‌గా ఫ్లైట్



హైదరాబాద్: మేజర్ న్యూస్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ యొక్క జాతీయ విమానయాన సంస్థ అయిన ఎతిహాద్ ఎయిర్వేస్, చెన్నై సూపర్ కింగ్స్కు అధికారిక స్పాన్సర్గా తన ఉత్తేజకరమైన కొత్త వెంచర్ను ప్రకటించడం ఆనందంగా ఉంది. సిఎస్కె స్వస్థలమైన చెన్నైలో జరిగిన ప్రత్యేక వేడుకలో ఈ భాగస్వామ్యం వెల్లడైంది. చెన్నై సూపర్ కింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథన్ ఇలా అన్నారు. ఎతిహాద్ ఎయిర్వేస్లో మా విలువలు, శ్రేష్ఠత పట్ల నిబద్ధత మరియు విజయం పట్ల మక్కువను పంచుకోవడమే కాకుండా, మా బ్రాండ్కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అసోసియేషన్ ప్రయోజనాలను కూడా పంచుకునే భాగస్వామి మాకు ఉంది. ఈ సహకారం సాంప్రదాయ స్పాన్సర్షిప్ యొక్క సరిహద్దులను దాటి ఉంది - ఇది మా అభిమానులకు అసాధారణమైన అనుభవాన్ని సృష్టించడం, క్రీడా భాగస్వామ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం గురించి. 2,000 మంది ఉత్సాహభరితమైన అభిమానులచే స్వాగతించబడింది, జట్టు అధికారులు మరియు చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాళ్ల సమక్షంలో కలైవానర్ అరంగంలో 'అవిష్కరణ కార్యక్రమం' జరిగింది, ఎతిహాద్ చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ వెనుక భాగంలో ప్రదర్శించబడుతుంది, ఈవెంట్లు, మ్యాచ్లలో యాక్టివేషన్లు మరియు అభిమానుల కార్యకలాపాలను ఆకర్షించడం ద్వారా, అలాగే చెన్నై సూపర్కు ప్రత్యేకమైన డీల్లను అందిస్తోంది. రాజుల అభిమానులు. ఎతిహాద్ ఎయిర్వేస్లో చీఫ్ రెవిన్యూ మరియు కమర్షియల్ ఆఫీసర్, ఎతిహాద్ ఎయిర్వేస్, ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు: చెన్నై సూపర్ కింగ్స్ను మా స్పోర్ట్స్ పోర్ట్ఫోలియోకు స్వాగతిస్తున్నప్పుడు ఈ రోజు అసాధారణమైన ప్రయాణానికి నాంది పలుకుతోంది. క్రికెట్ యొక్క గ్లోబల్ రెసొనెన్స్ విభిన్న కమ్యూనిటీలను ఏకం చేస్తుంది. ఎతిహాద్ మరియు చెన్నై సూపర్ కింగ్స్ విలువలు. మా సహకారం స్పాన్సర్షిప్ను మించినది; ఇది ఎతిహాద్, చెన్నై సూపర్ కింగ్స్ యొక్క సామూహిక స్ఫూర్తికి నిదర్శనం.

### యూజీసీ విభాగాధిపతి ప్రొఫెసర్ జియన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నర్సింహా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జేయన్టీయు హెచ్ జేఏసీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో హెచ్ఆర్డిసి యూజీసీ విభాగాధిపతి ప్రొఫెసర్ జియన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నర్సింహా రెడ్డికి లు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా జేయన్టీయు హెచ్ జేఏసీ నేతల విద్యార్థులు వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేయన్టీయుహెచ్ చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన విభాగాధిపతులు విద్యార్థులకు యూజీసీ ప్రోత్సాహకాల పట్ల అవగాహన పరుస్తూ సమాజంలోని అవసరాలకు అనుగుణంగా అధునాతన శాస్త్ర సాంకేతిక విద్య అందించేందుకు వారధిగా ఉండాలని కోరారు. ఆచార్యులకు నూతన విద్యా విధానం గురించి ఎప్పటికప్పుడు శిక్షణ ఇచ్చి గుణాత్మకమైన మార్పుకు కృషి చేయాలి తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలు సకాలంలో స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, సెక్రటరీ ప్రణయ్, ప్రవీణ్ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.





### సిడ్నీలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ఔట్‌లెట్ ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో లిటిల్ ఇండియా ఆవరణలోని హారీస్ పార్క్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షో రూమ్ ఔట్లెట్ ను శుక్రవారం ప్రారంభించారు. ప్రముఖ ఆస్ట్రేలియన్ క్రికెటర్ బ్రెట్ లీ ముఖ్యఅతిథిగా హాజరై షోరూంను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే 6వ అతి పెద్ద ఔట్లెట్ ను సిడ్నీలో అందుబాటులోకి రావడం తొలి భారతీయ ఆభరణాల బ్రాండ్ గా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ చరిత్ర సృష్టించింది అన్నారు. ప్రతి ఒక్కరు ఎంతగానో ఇష్టపడే బంగారు ఆభరణాలు డైమండ్స్ మలబార్ గోల్డ్ యొక్క ప్రత్యేకతలన్నారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్లాల్ అహ్మద్, ఇండియా ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఒ. ఆషర్, ఫర్ ఈస్ట్ అండ్ ఆస్ట్రేలియా రీజినల్ మేనేజర్ అజిత్ తో పాటుగా సిడ్నీ ప్రభుత్వ ప్రతినిధులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహక సిబ్బంది, కస్టమర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బిజెపి కార్పోరేట్, మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

**- 16 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**

**- సిఐటియు నాయకులు కీసరి నర్సిరెడ్డి, ఆలేటి ఎల్లయ్య**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి కార్పోరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ సర్కిల్ సిఐటియు కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన ఎన్జీఓస్‌కాలనీ లేబర్ అడ్డా వద్ద జరిగిన కార్యక్రమంలో కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంఆ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను 1996 నిర్మాణ కార్మికుల చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలని, సెస్సు నిదులన్ని కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని, గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కూటీలు, మోటార్ సైకిల్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు, అంగవైకల్యం కార్మికులకు 10 వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఆర్ధిక సహాయం ప్రభుత్వం అందించాలని, అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి ఇంటి స్థలం కెటాయించాలని కీసరి డిమాండ్ చేశారు.

### పి.వి కి భారత రత్న యావత్ బ్రాహ్మణ జాతికి గర్వ కారణం

**హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అత్యున్నత పురస్కారం ప్రకటించడం యావత్ సమాజానికి గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు, అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణలు తెలిపారు. ఆలస్యమైనా భారత రత్న పురస్కారం బహుభాషా కోవిదుడు, వివిధ రంగాల్లో భూ, ఆర్ధిక సంస్కరణలు తెచ్చిన పి.వి. కి ఇవ్వడం భారత రత్న పురస్కారానికే వన్నె తెచ్చిందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పివికి భారత రత్న ప్రకటించడం పట్ల యావత్ బ్రాహ్మణ జాతికి గర్వ కారణంగా ఉందన్నారు. దేశానికి విశేష సేవలందించిన మహానుభావుడికి భారత రత్న ఇవ్వడం ముదాహవం అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఫలాలను అందుకోవాలి

## •దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి • బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ లోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచార కర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ పతకం లబ్ది పొందకుండా మిగిలి పోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. భారత దేశాన్ని బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో మోదీ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేద వారు అభివృద్ధికి అన్ని సదుపాయాలు అందించాలనే ఉద్దేశ్యంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, బిజెపి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్యగౌడ్, చేనేత మోర్చా కన్వీనర్ రఘురామ్‌నేత, అర్బన్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముదుపు సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, నాయకులు రవిశంకర్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేళ్ల శ్రీనివాసరావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే బస్టాండ్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలకు పాల్పడుతున్నారని వారు పై మండల అధికారులు వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాస్ రావు ఆరోపించారు. శుక్రవారం స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు, ప్రయాణికులు కబ్జా చేసే ఆల్విన్ కాలనీ బస్టాండ్ ప్రదేశాన్ని పరిశీలించి నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా బస్టాండ్ స్థలం కాపాడుకుంటూ వస్తున్నామని తప్పుడు సర్వే నెంబర్లు సృాష్టించి కబ్జాకు పాల్పడేందుకు తప్పుడు పత్రాలతో వచ్చేవారిని అడ్డుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇదే స్థలంలో కబ్జాకు ప్రయత్నించే వారిపై లోకాయుక్తలో కేసు వేయడంతో లోకాయుక్త ఆదేశాల మేరకు మండల అధికారులు సర్వే చేసి ఇది ప్రభుత్వ స్థలంగా నిర్ధారించి ప్రభుత్వ స్థలం అని



బోర్డులు కూడా పెట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. సంక్షేమ సంఘాల బోర్డులు పెట్టి కబ్జాకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారని సంఘంపై చర్యలు తీసుకోవాలని మండల అధికారులను డిమాండ్ చేశారు. నాటి దివంగత మంత్రి పీజేఆర్ బస్టాండ్ కోసం శంకుస్థాపన చేసి బస్టాండ్ గా నామకరణం చేశారని తెలిపారు. 276 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమి అని మండల అధికారులు సర్వే మ్యాప్ ల ద్వారా కూడా విడుదల చేశారని అన్నారు. మీ చుట్టుపక్కల ఉన్న అన్ని కాలనీల వాసులకు ప్రభుత్వ భూమిని అని పేర్కొన్నారు. స్థానికంగా నిర్మించిన అపార్ట్మెంట్లో కూడా 276 సర్వేనెంబర్ ఉందని మండల అధికారులు కూల్చివేశారని, అపార్ట్మెంట్ చుట్టూ ప్లాస్టిక్ కవర్లు అడ్డుగా పెట్టి ఎన్నికల సందర్భంలో గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో కాంపౌండ్ వాల్ నిర్మించారని, మండల అధికారులు ఆ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన తెలియజేసిన వారిలో రాజు, బాలు, ఎం శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, ఇమాన్యుల్, రూబిన్, తదితరులు ఉన్నారు.

# మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం నిజాంపేట్ అంగన్వాడి స్కూల్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరి, బొర్రా చందు, ఆవుల జగన్ యాదవ్, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అంగన్వాడి స్కూల్ పిల్లలుతో కలిసి కేక్ కట్ చేసి మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా పార్టీల పేరుతో వేడుకలను జరిపి డబ్బును వృాఎధా చేయకుండా అవసరమైన వారి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రజా నాయకులు పిల్లలకు పండ్లు పంపిణి చేసారు.



# పీవీ నరసింహా రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ సభ్యులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మన దేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారికి కేంద్రప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ హార్ట్ కళాశాల వద్ద ఆర్టిఐ మరియు హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పాలాభిషేకం పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ మరియు హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ రాష్ట్ర సభ్యులు ఎరుకల మహేందర్ గౌడ్, అనిల్ కుమార్ సూర్యవంశం హైదరాబాద్ జిల్లా ఆర్గనైజర్

# హైందవ ధర్మంలో ఆవుకి ప్రత్యేక స్థానం

## డిప్యూటీ మేయర్





నిజాంపేట్ మేజర్ న్యూస్

హైందవ ధర్మంలో ఆవుకి ప్రత్యేక స్థానం ఉందని, పవిత్రంగా గోమాతను పూజించి పాపములను పోగొట్టుకొని ఆయురారోగ్యములను, అష్టైశ్వైర్యములను పొందవచ్చునని, గోవులకు తృాఎప్తిగా ఆహారము పెడితే సమస్త దేవతలకు ఆహారము పెట్టినంత పుణ్యఫలము కలుగుతుందని, మనసారా నమస్కరిస్తే సమస్త దేవతలకు నమస్కరించినంత పుణ్యము కలుగుతుందని, గోమాతకు ప్రదక్షిణము చేస్తే భూమండలము అంతా ప్రదక్షిణము చేసినంత ఫలము కలుగుతుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ గోశాలలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు గో సేవ చేసారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గోశాల అభివృాఎద్ధికి, నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి వారికీ ఎటువంటి అవసరం వచ్చిన వారికీ ఎల్లప్పుడు తోడుగా ఉంటాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి సభ్యులు, మార్వాడి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# 'సేవే దైవం'-శ్రీరాం రహి



సేవా దైవమని జిల్లెళ్ళమూడి అమ్మ పేర్కొన్నారని ఆధ్యాత్మికవేత్త శ్రీరాం రహి పేర్కొన్నార. నాంపల్లి ఎగ్జిబిషన్‌లో అమ్మ స్టాల్‌లో ఆయన మాట్లాడుతూ అమ్మ బోధనలను వ్యాప్తి చేస్తున్నామన్నారు. అమ్మ సందేశం ఆయన మాటల్లోనే...."చిన్నతనం నుండే దైవత్వాన్ని ప్రదర్శించింది జిల్లెళ్ళ మూడి అమ్మ.పెళ్ళి పులి అని భావించవద్దని నిరూపించేందుకే వివాహం చేసుకుంది. అనాధలు,అభాగ్యులను చేరదీసి ఆమె ఆదరించారు.తన భక్తులు అలానే ఉండాలని మార్గనిర్దేశనం చేసారు.వారికి సేవ చేయడమే దైవభక్తి అని అదే ముక్తిని ఇస్తుదని అమ్మ తెలిపారు.ఏకకుటుంబంగా భావించి ఎవరికి కష్టమున్నా ఆదుకోవాలని అమ్మ కోరారు.ప్రేమ,ఆదరణ,ప్రేమ,జ్ఞానం అంతటా వ్యాపించాలని అమ్మ ఆకాంక్ష"-అని వి.శ్రీరాం రహి తెలిపారు.

# బీజేపీతో సంఘీభావంగా ఆర్‌పీఐ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఆర్‌పీఐ పార్టీ (రాందాస్‌అథ్వాలే)లోక్‌సభ ఎన్నికల్లో అన్నిస్థానాల్లో పోటీచేస్తుందని పార్టీ తెంలగాణ అధ్యక్షులు పసుల రవికుమార్ పేర్కొన్నారు.బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రెస్‌మీట్‌నిర్వహించారు.పార్టీ అసెంబ్లీలో పోటీచేసిన అభ్యర్థులతో సమీక్షాసమావేశం జరిగింది.అసెంబ్లీలో12స్థానాల్లో పార్టీ పోటీచేసందనితెలపారు.రాష్ట్రంలో బీజేపీ కూటమిలో ఈ పార్టీ ఉందని,రాష్టంలో బీజేపీ తమతో కలసి వస్తే తాము సంఘీభావం తెలుపుతామన్నారు.శివ నాగేశ్వర్ గౌడ్,శ్రావణ్‌కుమార్ ,శివరాజ్, ఆర్.ప్రసాద్,గౌరీ,వరికుప్పల కృష్ణయ్య,శివరాజ,స్నేహలత,రాజేశ్,లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

**● ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో మహాసభలు ● టిపిటీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి**








హైదరాబాద్ మేజర్ న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమ కాలం 1944లో ఆవిర్భవించిన ఏపిటిఎఫ్ ఏడున్నర దశాబ్దాలుగా విద్యా వ్యాప్తికి, విద్యారంగ ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి సంస్థాపరంగ, ఐక్య వేదికల ద్వారా ఎన్నో ఉద్యమాలను నిర్వహించింది. 1983లో తెలంగాణకు విస్తరించి విద్యారంగంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను ఎదిరిస్తూ విద్యారంగ పురోగతి, ఉపాధ్యాయుల సంక్షేమం, శాస్త్రీయ విద్యా విధానం, కామన్ స్కూల్ వ్యవస్థ, శాస్త్రీయ వేతన వ్యవస్థ సాధన మొదలగు ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి భావ వ్యాప్తి కోసం అనేక సభలు, సమావేశాలు , సదస్సులను నిర్వహించి అనేక ఉద్యమాలకు పురుడు పోసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత ఏపిటిఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)గా మారి, అవే ఆశయాలను కొనసాగిస్తూనే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల, మహిళల అభివృద్ధికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో టిపిటిఎఫ్ పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయి. దరిమలా విద్యారంగం రోజు రోజూ సంక్షోభంలో కూరుకు పోతున్నది. విద్యను పొందాల్సిన పేదల పిల్లలు, విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా సమస్యలలో ఉన్నారు. ఏళ్ల తరబడి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ రూల్స్, పండితుల, పి ఇ టి ల అప్గ్రేడేషన్ కోర్టుల్లో నానుతున్నాయి. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు పాలకుల దయా దాక్షిణ్యాల పరిధిలోకి వెళ్ళింది. కే జి బి వి టీచర్స్ వెట్టిచాకిరితో మగ్గుతున్నారు. మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలు, ఐటిడీఎ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు అనునిత్యం రగులుతున్నాయి. విద్యారంగానికి నిధుల కేటాయింపులు రోజు రోజూ తగ్గిస్తున్నారు. పదోన్నతులు, నియామకాలు చేపట్టక పోవడం వల్ల పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు కునారిల్లుతున్నాయి. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అందులో భాగంగా ఉపాధ్యాయ సమస్యలను కూడా ఏమాత్రం పట్టించుకోలేదు. సమస్యల పరిష్కారం కోసం నిరసనలు ప్రదర్శనలు చేస్తె అడుగడుగునా అరెస్టులతో అడ్డుకుంటు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం జరిగింది. దరిమెలా ఉమ్మడి రాష్ట్రంలో పరిష్కారానికి నోచుకోని పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సమస్యలకు మరిన్ని సమస్యలు తోడయ్యాయి. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమంటే అదేదో ఉపాధ్యాయుల వ్యక్తిగత లాభం కోసం చేస్తున్నట్లు గత పాలకులు భావించడం కూడా జరిగింది. కానీ ఉపాధ్యాయుల సంక్షేమంలో పాటే విద్యారంగ భవిష్యత్తు ముడిపడి ఉంటుందనే వాస్తవ కోణాన్ని విస్మరించారు. ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెందిన సమస్యలను పార్టీలు వారి వారి మ్యానిఫెస్టోల్లో కూడా చేర్చడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని కొత్త ప్రభుత్వం మీద ఉపాధ్యాయులు అనేక ఆశలు పెట్టుకున్నారు. వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను ప్రకటించాలని టీపీటీఎఫ్ కోరుతుంది. జాతీయ విద్యావిధానం 2020 ప్రజానుకూల విద్యకు బదులుగా ప్రైవేటీకరణ ను బలోపేతం చేసేదిగా, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం కు తిలోదకాలు ఇచ్చింది. విద్యను ఉమ్మడి జాబితాలో నుండి తొలగిస్తూ కేంద్రం గుప్పిట్లోకి తీసుకునే కుట్రను ముందుకు తెచ్చింది. సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చొప్పించడం జరుగుతోంది. ఈ పరిస్థితుల మార్పుకోసం టి పి టి ఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలోనే 2017 జనవరిలో సిద్దిపేటలో మొదటి రాష్ట్ర మహాసభలను జరిపింది. రెండవ విద్యా మహాసభలను 2024 ఫిబ్రవరి 11, 12న ఖమ్మల పట్టణంలో నిర్వహిస్తుంది. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు- ప్రభుత్వ బాధ్యత ప్రధానాంశంగా ఉచిత నిర్బంధ విద్య, కామన్ స్కూల్ విద్య, శాస్త్రీయ విద్య మరియు విద్యారంగ సమస్యలపై, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చించి , కార్యాచరణ రూపొందించడానికి వేలాది మంది ఉపాధ్యాయుల, విద్యాభిమానులతో ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తుంది. మహా సభలలో అంతరాలు లేని విద్య ప్రజల హక్కు- ప్రభుత్వ బాధ్యత, నూతన విద్యా విధానం 2020 - రాజ్యాంగ విలువలు ఫాసిజం - బుద్ధి జీవుల పాత్ర, మహిళల స్థితిగతులు - కర్తవ్యాలు,ప్రభుత్వ విధానాలు - ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ పరిస్థితులు - ఫలితాలు, ప్రభావాలు అనే విద్యారంగ, సామాజిక, ఆర్థిక,అంతర్జాతీయ అంశాలపై బుర్రా రమేష్, జి.హరగోపాల్, ఎ.నర్సింహారెడ్డి, సి.కాశీం, చందనా చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్, పి.ప్రసాద్ లాంటి మేధావులు ప్రసంగించనున్నారు. తేదీ ఫిబ్రవరి 11 నాడు సాయంత్రం 4.00 గంటలకు ఖమ్మం పట్టణంలో ఉపాధ్యాయుల,విద్యారంగ మరియు సామాజిక సమస్యలు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ ఉంటుంది. ఆ తదుపరి జరిగే బహిరంగ సభలో ప్రొఫెసర్ కోదండరాం, గుమ్మడి నర్సయ్య, మాజీ శాసన సభ్యులు, టి.రమేశ్ విజ్ఞాన దర్శిని, వి.సంధ్య పివోడబ్ల్యూ, విమలక్క అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తదితరులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు,విద్యాభిమానులు మహా సభలలో పాల్గొన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ పిలువునిస్తున్నట్లు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి లు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ కమ్యూనిటీ హాల్లో సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సేవాలాల్ మహారాజ్ పోస్టర్ ను సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్ నాయక్ చేతుల మీదుగా పోస్టులను ఆవిష్కరించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి ఎన్.శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 15న సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర బంజారా సంఘాల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పవన్ రాథోడ్,దాసర నాయక్,రాజు



నాయక్, గజా నాయక్, లచ్చు, విజయ్, చిన్న,సిపిఐ పార్టీ నాయకుడు షేక్ మొహమ్మద్, అంజయ్య, దేవి, సరోజ, తదితరులు పాల్గొన్నారు...

## పివి నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన వేళ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని కీ. శే. పి.వి. నరసింహారావుకు భారత రత్న ప్రకటించిన సందర్భంగా ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపిన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్.

# బుక్ ఫెయిర్ ప్రారంభం



36వ హైదరాబాద్ నేషినల్ బుక్‌ఫెయిర్‌ను పద్మశ్రీ కూరెళ్ళవిఠలాచార్య శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ బుక్ ఫెయిర్ ఇందిరాపార్కు వద్దగల ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 19వరకు పాఠకులకు అందుబాటులో ఉంటుంది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# సూత్రా లైఫ్ స్టైల్ అండ్ ఫ్యాషన్ ప్రదర్శన ప్రారంభం



బంజారాహిల్స్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్కృష్ణ హోటల్లో సూత్రా లైఫ్ స్టైల్ అండ్ ఫ్యాషన్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ ప్రదర్శనలో మగువలు మెచ్చే అన్నీ రకాలైన వస్త్రాభరణాలు ఒకే వేదికపై కొలువుదీరాయి. ఈ ప్రదర్శనను బిగ్బాస్ ఫేమ్ అశ్వినీ శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వినీ శ్రీ తోపాటు పలువురు మోడల్స్ పాల్గొన్ని సందడి చేశారు. ఈ ఎగ్జిబిషన్లో వెడ్డింగ్ కలెక్షన్తో పాటు యాక్సిసరీస్, అభరణాలను ప్రదర్శిస్తూ....ఫొటోలకు పోజులిస్తూ.... ఆకట్టుకున్నారు. వస్త్రాభరణాలంటే అమ్మాయిలకు అమితమైన ప్రేమ అని అశ్విని అన్నారు. బిగ్బాస్ సీజన్ 7 తర్వాత పలు సినిమా అవకాశాలు వచ్చాయని...త్వరలోనే వాటి వివరాలు తెలువుతానని చెప్పారు. మూడ్రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న దాదావు 200 మందికి పైగా డిజైనర్లు డిజైన్ చేసిన సరికొత్త ఉత్పత్తులను నగరవాసులకు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# భారతదేశంలో 'సోకు' కాస్మోటిక్స్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో 'సోకు' కాస్మెటిక్స్ చర్మ సంరక్షణ, అలంకరణ బ్రాండ్ అధికారికంగా ప్రారంభమైంది. చర్మ సంరక్షణతో పాటు సులభంగా, సరసమైనదిగా, ప్రభావవంతంగా ఉండాలనే ఉద్దేశంతో స్థాపించబడినది. సైన్స్ ఆధారిత సహజ పదార్థాలను మిళితం చేసి బహుళ ప్రయోజనాలు గల ఉత్పత్తులను అందిస్తుంది. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మమే లక్ష్యంగా పెట్టుకుంది. ఐలైనర్లు, లిప్టిక్లు, కాంపాక్ట్ పౌడర్లు, ఫేస్ వాష్లు, ఫేస్ మాయిశ్చరైజర్లు, సన్స్క్రీన్లు తదితర అనేక రకాల ఉత్పత్తులను అందిస్తోంది. ఈ సందర్భంగా సోకు డైరెక్టర్ జగతి రెడ్డి మాట్లాడుతూ సోకు సౌందర్య సాధనాలు సంప్రదాయ చర్మ సంరక్షణ సంక్లిష్టతలను ఛేదించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. సరళమైన పరిష్కారాలు, అందమైన ప్యాకేజింగ్ అందించడంతో ఆత్మవిశ్వాసం, స్వీయ వ్యక్తీకరణను ప్రేరేపిస్తుందని తెలిపారు. చర్మ సంరక్షణ, మేకప్ ప్రయాణం అనేది మీరు గర్వపడేలా రూపొందించబడ్డాయని తెలిపారు.సోకు కాస్మెటిక్స్ బ్రాండ్ హెడ్ ఒరూజ్ ఫరీనా మాట్లాడుతూ చర్మ సంరక్షణ, సౌందర్య సాధనాల ప్రపంచంలో ఈ సమయం ఆవశ్యకతను గుర్తించామన్నారు. స్వీయ యాజమాన్యం కల, స్వీయ సాధికారత కల, వాస్తవానికి పవర్ ప్యాక్డ్ ఉత్పత్తులను రూపొందించడానికి అద్భుతమైన పదార్థాలను ఒకచోట చేర్చడం ద్వారా ప్రపంచాన్ని జయించాలనేది కల.

## సాయి సంతోష్ రెడ్డికి
# ఎంపీఆర్ ఘన నివాళి



సంతోష్ రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు వి.న్.రెడ్డి కాలనీ కుషాయిగూడ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెంకట్ రామ్ రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి చిత్ర పటానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు .ఈ కార్యక్రమం లో గజ్వేల్ నర్సి రెడ్డి గారు ,లింగంపల్లి రామకృష్ణ ,సుజిత్ రెడ్డి ,విట్టల్ ,లింగం ,శివ ,సంతోష్ రెడ్డి ,భూపాల రెడ్డి పాల్గొన్నారు

సూర్య

శనివారం
10 ఫిబ్రవరి 2024

# కళాకారులను ప్రోత్సహిద్దాం - నాటక రంగాన్ని కాపాడుకుందాం

- ఆంద్ర సాంబమూర్తి జయంతి సభలో వక్తలు
- ఆహుతులను ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటకం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఒకనాటి ప్రజల వినోదమైన నాటకరంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకోసం కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు నాటకాభిమానులు, పెద్దలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సినీ నటులను తలపించే విధంగా నాటక ప్రదర్శనలో తమ హావభావాలు, పద్య పఠనంతో అత్యంత ప్రతిభను చాటడంతో పాటు నాటకాభిమానులను ఆకట్టుకునే వేషాధారణలతో నాటకాన్ని ప్రదర్శించిన రంగస్థల కళాకారుల నటనా ప్రదర్శన అద్భుతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారి సహాయ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య, వేదభూమి వారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ బుధవారం సాయంత్రం దర్శక విశారద ఆంద్ర సాంబమూర్తి 80వ జయంతి సందర్భంగా వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ చంద్ర కళా వేదిక పై శ్రీ కృష్ణ విజయం పాండవోద్యోగం నాటకంలోని ఘట్టాల ప్రదర్శన నిర్వహించారు. ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్న ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, సత్యభామగా సిహెచ్‌విఆర్‌కె మూర్తి, నరకాసురునిగా వి. సూర్యప్రకాష్, దుర్యోధనుడు, సేనాపతిగా బిటి ప్రసాద్, అర్జునుడు, దేవేంద్రుడుగా మట్టపర్తి నమఃశివాయ, శుక్రచార్యుడుగా ఎల్.బుగ్గయ్యలు నటించి మెప్పించారరు. నాటక ప్రదర్శనకు సంగీతం అబ్బురి వెంకటస్వామి, మంగపతిరావు, మేకప్ బి. పరమేష్, లైటింగ్‌మైకులు బాబు సౌండ్స్, రంగాళంకరణ జైపాల్‌రెడ్డి, శర్మ లు అందించగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు సహకారం అందించాడని, విపికె బసవయ్య దర్శకత్వవ వహించగా, పంపన వెంకటేశ్వర్‌రావు నిర్వహణలో కార్యక్రమం జరిగిందని, రంగ స్థల నాటకీకరణ, పర్యవేక్షణ వి. సూర్యప్రకాష్ చేశారని వర్కింగ్ ప్రసిడెంట్ పి.వి.వి సత్యనారాయణ, కార్యదర్శి వర్దని తెలియజేశారు.

# ఈ.వి.యం హటావో, బ్యాలెట్ పేపర్ వాపస్ లేకవో

- దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదం కొనసాగాలి
- మన కోసం వ్రాసుకున్న రాజ్యాంగం నడవాలి
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఉపాధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచంలోని స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి దేశ ప్రజల బ్యాంక్ అకౌంట్లలో వేస్తామని, లోక్ పాల్ బిల్లు తీసుకోస్తామని, స్వదేశీ జాగరణ పేరుతో విదేశీ కార్పోరేట్ కంపెనీలను వ్యతిరేకిస్తున్నట్లు, దేశ భక్తి పేరుతో ఒక రకమైన మానసిక ఒత్తిడిని పెంచి మోదీ నాయకత్వంలోని బిజెపి అధికారలలోకి వచ్చిందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకరాచారి గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కులం, మతం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తు దేశ ఐక్యతకు భంగం కలగిస్తుందని, ఇంకోపక్క ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తు కొద్ది మంది దేశ బడా కార్పోరేట్‌లకు, విదేశీ కంపెనీలకు దోచి పెడుతుంది ఎవరో ప్రజలు అర్ధంచేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయలేదు, మహిళా రిజర్వేషన్లు ఎందుకు అమలు కావడం లేదు, రైతు వ్యతిరేక నల్లచట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించింది ఎవరు, అర్ధాంతరంగా నోట్లు రద్దు చేయడం వల్ల లబ్ధి పొందిన వర్గాలు ఎవరు, ఆర్ధికంగా నష్టపోయింది ఎవరో ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని బెజ్జంకి సూచించారు. జ్యూడిషియల్ అన్ని రకాల హోదాల్లో బడుగులకు ఉండాల్సిన వాటా ఎదుకు వర్తింప చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం, విద్య, వైద్య రంగాల్లో కార్పోరేటీకరణ ఎవరి కోసం అన్నారు. దేశంలోసామాన్య, మధ్య తరగతి ప్రజల ఆదాయాలుపెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం సేల్స్ టాక్స్, ఇన్‌కం టాక్స్, సర్వీస్ టాక్స్, టోల్ టాక్స్ తదితర టాక్స్‌లు చాలవన్నట్లు జిఎస్‌టి పేరుతో నిలువు దోపిడీ చేస్తుందని మండి పడ్డారు. ఆదాని, అంబాని వంటి కొద్దిమంది బడా పారిశ్రామిక వేత్తలకు దేశ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతుందని బెజ్జంకి విమర్శించారు. మాటల్లో దేవ భక్తి, చేతల్లో కార్పోరేట్ భక్తి చూపిస్తున్న పాలకుల మాయమాటలు నమ్మిన ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్దంగా లేరన్నారు. ఈ సారి ఖచ్చితంగా ప్రజలు వ్యతిరేక ఓటు వేస్తారన్నారు. అందుకోసం ఈవియం ల వాడకం ద్వారా తిరిగి అధికారం నిలబెట్టుకోవాలని గట్టి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈవియం ల ద్వారా అవకతవకలు జరుగుతున్నాయనే విషయాలను గ్రహించి ఈవియంలను నిషేదించారని, మన దేశంలోకూడా ఈవియం హటావో, బ్యాలెట్ పూపర్ వాపస్ లేకవో అని దేశ ప్రజలు ఎన్నికల కమీషన్‌ను డిమాండ్ చేస్తున్నారని ఈ సందర్భంగా బెజ్జింకి ప్రభాకరాచారి తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం కొనసాగాలని, డా. బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో మనం మన కోసం వ్రాసుకున్న రాజ్యాంగం కొనసాగాలంటే ఈవియంలను నిషేదించి బ్యాలెట్ పేపర్ ను వాపస్ తీసుకురావాలని ఈ విషయాలపై ప్రతి ఒక్కరు నినదించాలని బె జ్జంకి ప్రభాకరాచారి అకాంక్షించారు.

# కుషాయిగూడ మారుతి మిత్రమండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ లోని మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుషాయిగూడ పోచమ్మ గుడి వద్ద... ప్రజలకు అన్నసంతార్పణం చేశారు. ముందుగా పోచమ్మ గుడిలోని పోచమ్మ ,ముత్యాలమ్మ , నల్ల పోచమ్మ అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పెద్దలతో కలసి నిర్వాహకులు అన్నదానాన్ని ప్రారంభించారు. లోకకళ్యాణార్థం ప్రతినెల అమావాస్య రోజున కుషాయిగూడ పోచమ్మ గుడి వద్ద అన్నసంతర్పానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మారుతి మిత్ర మండలి అధ్యక్ష కార్యదర్శులు అశోక్ చారి, హనుమంతులు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 800 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మారుతీ మిత్ర మండలి ఉపాధ్యక్షులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, వేణు గోపాల్ చారి, కోశాధికారి బాబు గౌడ్ , కార్యనిర్వాహక కార్యదర్శి కాసుల సూరి గౌడ్, కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి ఆలయం ఫౌండర్ చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు తాళ్ల వెంకటేష్ గౌడ్, అనుముల నరసింహారెడ్డి, సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ మరింత పెరిగింది

## గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఎక్స్‌పో సదస్సులో వక్తలు

## అవార్డులు అందించిన ఎక్స్‌పో గైలాక్సీయా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః హైదరాబాద్లో సాఫ్ట్వేర్ రంగం గణనీయమైన ప్రగతి సాధించిన నేపథ్యంలో కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ మరింత పెరిగిందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం హైటెక్స్ లో జరుగుతున్న గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఎక్స్పో 2024 సందర్భంగా సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ, ఇండస్ట్రియల్, ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్స్, బిజినెస్, ఎడ్యుకేషన్ రంగాలకు చెందిన ప్రతినిధులు పూజ పటోడియా, ప్రియాంకరెడ్డి, డాక్టర్ మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ, ఫార్మా, ఇండస్ట్రియల్ రంగాల్లో ఉద్యోగులకు గిఫ్ట్స్ ఇవ్వడం ద్వారా వారిని మరింత ఉత్సాహంగా పని చేసేలా చేస్తాయని తెలిపారు. కార్పొరేట్లు గిఫ్ట్ అండ్ స్టేషనరీ కోసం గిఫ్ట్ కూపన్స్, గిఫ్ట్ పాస్లు, గిఫ్ట్ కార్డులు కోసం ప్రత్యేకంగా పరిశోధన చేస్తారని తెలిపారు. ఈనేపథ్యంలో దేశవ్యాప్తంగా ఏటా గిఫ్ట్ అండ్ స్టేషనరీ వ్యాపారం రూ.4500 కోట్ల వరకు జరుగుతోందని స్పష్టం చేశారు. గిఫ్టింగ్ ఇండస్ట్రీని మరింత విస్తరించే దిశగా దేశ, విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రత్యేక ఉత్పత్తులు ఈ జీఎస్ఐ ఎక్స్పో లో ప్రదర్శిస్తున్నామని ఎక్స్పో ఇంచార్జీ రాఖీ ముఖర్జీ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూజ పటోడియా, ప్రియాంక రెడ్డి, డాక్టర్ మూర్తి, డాక్టర్ సీఎస్ తస్నీమ్ షరీఫ్, రీచాసింగ్, సూర్య, డాక్టర్ ఉషా ఎనమంద్ర, సాధన ఇంటర్నేషన్ నలంద, పుల్లారెడ్డి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్, మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రతినిధులకు ఈ సందర్భంగా అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎక్స్పో ఇంచార్జీ రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ శనివారం వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని వివరించారు.



కాప్రా, మేజర్‌న్యూస్ :వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసిఐఎల్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ ముఖ్య అతిథిగా సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా హాజరై అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృాఎద్ధురాలు మాలే వరమ్మ కి ఈనెల పించిని 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృాఎష్ణ గుప్తా ఉపాధ్యక్షులుచెన్న చక్రపాణి గుప్త తాటి శ్రీనివాస్ గుప్త ఏచూరి నాగేశ్వర్ గుప్త నంగునూరి అశోక్ గుప్త కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్త చందా సంతోష్ గుప్త అమర కృాఎష్ణ గుప్త బల్లి శ్రీధర్ గుప్త కార్యవర్గ సభ్యులు ఎనిశెట్టి రమేష్ గుప్త మిర్యాల అరుణ్ గుప్త రాయికంటి వేణు గుప్త ఉప్పల ఆంజనేయులు గుప్త సభ్యులు భగవాన్ గుప్త పెద్ది నవీన్ గుప్త తలాపల్లి అశోక్ గుప్త నాల్ల సతీష్ గుప్త ఎనిశెట్టి మురళి గుప్త నీలా కిషోర్ గుప్త రాయికంటి ముత్యాలు గుప్త రవ్వ ఈశ్వర్ రావు గుప్త పెద్ది శ్రీనివాస్ గుప్త చంద్రగిరి తరకేశ్వర్ గుప్త ఎనిశెట్టి సుదర్శన్ గుప్త బచ్చు నగేష్ గుప్త కూరపాటి విజయ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



కాప్రా, మేజర్‌న్యూస్ : బిజెపి సీనియర్ నాయకులు మల్కాజ్గిరి పార్లమెంట్ మల్కాకోమరయ్య (చెర్మన పల్లవి గ్రూప్) ఆధ్వర్యంలో శుక్రవారం కుషాయిగూడ శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ పర్యటించి విద్యార్థులకు ఎక్సమ్ పాడ్స్ డిస్ట్రిబ్యూషన్ చేసారు. ఈ కార్యక్రమలో శిశు మందిర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాధికా ,యువమోర్చ జిల్లా అధ్యక్షులు చల్ల ప్రభాకర్ ,నాయకులు వెంకుల్,ఉప్పల్ అసెంబ్లీ అఖికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్, బ్రహ్మచారి,సుధాకర్,యువమోర్చ రాష్ట్ర సెల్ కన్వీనర్ పవన్ కుమార్,బజరంగ్ దళ్ విభాగం కన్వీనర్ సుమంత్,కుషాయిగూడా బజరంగ్ దళ్ ప్రకాండ కన్వీనర్ అరుణ్,యువమోర్చ జిల్లా కార్యదర్శి నవీన్,యువమోర్చ నాయకులు భరత్, వీరేష్,అనిల్, పాల్గొన్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న సంతానలేని సమస్యలు

**● జంటల మధ్య గర్భధారణ సాధించడంలో వైఫల్యం. ● స్త్రీ పురుష మధ్యలో పునరుత్పత్తి (పిల్లలు పుట్ట లేకపోవడం) సంక్షోభం. ● లైఫ్ స్టైల్ మారడంతోనే పునరుత్పత్తి పై ప్రభావం. ● జీనోమ్ ఫౌండేషన్...**



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో సంతాన లేమి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని జీనోమ్ ఫౌండేషన్ పేర్కొంది. సమాజంలో వస్తున్న మార్పులు జీవనశైలిలో జరుగుతున్న పరివర్తనలు వంటివి రోజు రోజుకు పెరుగుతూ సంతాన సమస్య పురుషుల్లో అధికమైందని చెప్పింది. గతంలో సంతాన సమస్యలు మహిళల్లో అధికంగా ఉండేదని గత దశబ్ద కాలంగా మహిళా పురుషులు ఇద్దరు సమాన భాగం అయ్యారని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని జీనోమ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫౌండేషన్ ఎండి కేపీసీ గాంధీ, డాక్టర్ సుమ, ప్రొఫెసర్ వి సంధ్య, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ వసుంధర హాజరై మాట్లాడారు. ఆరోగ్యకరమైన జంట ద్వారా విజయవంతమైన గర్భాధారణ సాధించడంలో స్త్రీ పురుష వైఫల్యం చెందుతున్నయని, దేశంలో మిలియన్ కంటే ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. జీవనశైలిలో వేగవంతమైన పరివర్తన వల్ల పురుషుల పునరుత్పత్తి ఆరోగ్యంపై వినాశకరమైన ప్రభావానికి దారితీస్తుందన్నారు. పర్యావరణ కాలుష్యం, స్పెర్మటో జెనోసిస్, స్టెరాయిడ్ జెనోసిస్,స్పెర్మ్ పనితీరును బలహీనపరుస్తుందన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తిలో ఫార్మసిటికల్స్ మొదలైన వాటిలో ఉండే థాలెట్స్, ఫారబిన్స్, బిస్ఫినాల్, ఎండోక్రైన్ వంటి కెమికల్స్ వృషణాలకు హాని కలిగిస్తుందని తెలిపారు. వృత్తిపరమైన ఆంక్షలు ఆర్థిక కట్టుబాట్లు మొదలైన వాటి కారణంగా ఈ రోజుల్లో పేరంట్ గా ఆలస్యం చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. పెరిగిన వయసు సంతానంలో గర్భస్రావం ప్రారంభ దశలో పిల్లల మరణాలు పుట్టుకతో వచ్చే మానసిక రుగ్మతలతో అనేక సమస్యలకు దారితీస్తున్నాయని చెప్పారు. అధిక ధూమపా నం మద్యపానం వంటివి జీవనశైలిలో సంతాన ఉత్పత్తి పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్న యన్నారు. అస్థిరమైన జీవనశైలి కాలుష్యం మధుమేహం వంటి అనేక కారణాలవల్ల పురుషుల్లో పిల్లలు పుట్ట లేకపోవడం వేగంగా పెరిగిందని తెలిపారు. జంటలు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతూ సాధారణ కుటుంబ జీవితాన్ని గడపడంలో విఫలమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గర్భధారణ అవకాశాలను పెంపొందించడంలో జీవనశైలి కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల సమతు ల్య ఆహారం సరైన నిద్ర బరువు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసమన్నారు. మగ ఆడ జంటలకు నిర్దిష్ట ఆహారం ఒత్తిడి ఆందోళన నుండి ఉపశమనం పొందేం దుకు మార్గ నిర్దేశం కౌన్సిలింగ్ సమగ్ర విధానం నిర్దిష్ట యోగసనాలు ద్వారా నిరూపితమైన సాంప్రదాయ ఆయుర్వేద మందులను సూచించడం ద్వారా పునరుత్పత్తి వ్యవస్థను బలోపేతం జరుగుతుందని తెలిపారు. పునరుత్పత్తి కోసం జంటలు లక్షల రూపాయల ఖర్చు చేస్తున్నారని అంత అవసరం లేదన్నారు. వైద్య పరంగా చిన్న చిన్న సమస్యలు ఉంటే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. గతంలో టెస్టుల కోసం ఇతర ప్రదేశాలకు వెళ్లే అవసరం ఉండేదని కానీ నేడు వాటికోసం ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ప్రస్తుత భారత దేశంలో అత్యాధునిక సాంకేతి కలు సౌకర్యాలు ఉన్నాయని హైదరాబా దులో అద్భుతమైన ప్రయోగ శాలలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇన్ఫిర్టిలిటీ సొల్యూషన్స్ కోసం అన్ని వసతులతో మెడికల్ టూరిజం రోజుకు పెరుగుతుందని ద్వారా విదేశీ మారక ద్రవ్యం వస్తుందన్నారు. అమెరికా యూకే మిడిల్ ఈస్ట్ నుండి ప్రజలు సంతాన సమస్యలతో ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. జంటల్లో పునరుత్పత్తి సాధించడానికి జీనోమ్ ఫౌండేషన్ సమీకృత విధానాన్ని సాధించిం దని దీని ద్వారా అనేక జంటలు పునరుత్పత్తి సాధించడంలో సఫలీకృతమయ్యారని తెలిపారు. జన్యు, పునరుత్పత్తి సమస్యలతో బాధపడుతున్న స్త్రీ పురుషులు జీనోమ్ ఫౌండేషన్ ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జీనోమ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ ఎస్ కనక భూషణం తోపాటు ఫౌండేషన్ సభ్యు

# కూచిపూడి కళా వైభవం

**● ముగ్గురు నృత్య, సంగీత విద్యాంసుల ఆధ్వర్యం లో కార్యక్రమం ● కూచిపూడి నాట్యం, కర్ణాటిక్ సంగీత సమ్మేళనంతో శ్రీ కృష్ణ కథ, ● లోటస్ పాండ్ రావి నారాయణరెడ్డి మెమోరియల్ ఆడిటోరియం వేదికగా ప్రదర్శన**




హైదరాబాద్, మేజర్ న్యూస్: త్రిసంగమంలాంటి ప్రఖ్యాత కర్ణాటిక్ సంగీత విద్వాంసురాలు (గాయని), కూచిపూడి నృత్యంలో తన ప్రస్థానాన్ని పదిలం చేసుకుంటున్న వర్ధమాన నృత్యకారిణి అవని రెడ్డి విశావరం, సీనియర్ కూచిపూడి నృత్యకారిణి–నాట్య గురువు అభా నక్టోడ్‌ల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ కథను నాట్య, సంగీత సమ్మోహన ప్రదర్శనకు నగరంలోని లోటస్ పాండ్ రావి నారాయణరెడ్డి మెమోరియల్ ఆడిటోరియం వేదికగా మారింది. ఈ అద్భుత కళాకారుల నయనానందమైన ప్రదర్శన శనివారం సాయంత్రం 7 నుంచి 08:30 గంటల వరకు కొనసాగనుంది. శ్రీకృష్ణుని మనోహరమైన కథకు ఈ విద్వాంసుల కళతో ఆత్మను నింపనుంది. సంగీత స్వరాలు, నాట్య పదనిసలతో అనిర్వచనీయమైన అద్భుత కళా వేదికను ఆస్వాదించడానికి టిక్కెట్లను బుక్ మై షో https://in.bookmyshow.com/events/kris..., PayTM https://insider.in/krishnas-ensemble-. లింక్లలో పొందవచ్చు.



చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ భవనం లో శుక్రవారం అభయ అధ్వర్యంలో జరిగిన బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోంతు శ్రీదేవి యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ముందు జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధి నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు, అభయ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా ఆగ్రహం ప్రతిబింబించేలా 16న దేశ వ్యాప్త భారీ సమ్మె

## - తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మోడీ ప్రభుత్వ వినాశకరమైన కార్మిక మరియు రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా ఆగ్రహాన్ని ప్రతిబింబించేలా ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త భారీ సమ్మె నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం తెలిపారు. ఫిబ్రవరి 16 న జరిగే భారత్ బంద్ లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రవాణారంగా కార్మికులు ట్రాన్స్పోర్ట్ బంద్ పాటించి విజయవంతం చేయాలనీ కోరారు. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ జేఏసీ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ట్రాన్స్పోర్ట్ బంద్ వాల్ పోస్టర్ ను జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం (ఏఐటీయూసీ), వి. మారయ్య (బిఆర్టియు), రాజేందర్ రెడ్డి ( లారీ యజమానులు సంఘం), షేక్ సలావుద్దీన్ (క్యాబ్ జేఏసీ), ట్రాన్స్పోర్ట్ జేఏసీ నేతలు నగేష్, తిరుమలేశా గౌడ్, ప్రేమ్ చందర్ రెడ్డి, సిహెచ్. జంగయ్య, ఎస్కె. లతీఫ్, నిరంజన్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి. వెంకటేశం మాట్లాడుతూ భారత ప్రభుత్వం భారతీయ శిక్షాస్మృతి స్థానంలో భారతీయ న్యాయ సంహిత–2023 ని తీసుకొచ్చిందని, ఐపిసి సెక్షన్ 304(ఎ) ప్రకారం ప్రమాదానికి కారణమైన డ్రైవర్కు గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని, అయితే, కొత్త భారతీయ న్యాయ సంహిత లో విభాగం రెండుగా విభజించబడిందని, మొదటి సెక్షన్లో ప్రాణాంతక ప్రమాదాలకు ఐదేళ్ల జైలుశిక్ష మరియు జరిమానా, రెండవ సెక్షన్లో హిట్ రన్ కేసుల విషయంలో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని తెలిపారు, బిఎన్ఎస్ కంటే ఐపీసీ లో శిక్షలు న్యాయమైనవని స్పష్టమైందని, ఈ నిబంధనలు అమలైతే, డ్రైవర్లు రోడ్లపై కాకుండా జైళ్లలో ఉండాల్సి వస్తుందని, ఈ క్రూరమైన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేసారు. రోడ్డు రవాణా రంగంలోని కార్మికులు, ప్రత్యేకించి అసంఘటిత రోడ్డు రవాణా కార్మికులు పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, వారానికోసారి విశ్రాంతి వంటి ఎలాంటి కార్మిక చట్టాల పరిధిలోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురాలేదని అన్నారు. పోలీసులు, రవాణాశాఖ అధికారుల వేధింపులు నిత్యకృత్యంగా మారాయని, భవన నిర్మాణ, బీడీ కార్మికులకు ఉన్న సామాజిక భద్రత రవాణారంగా కార్మికులకు లేదని, వారి పని పరిస్థితులు చాలా దయనీయంగా మారాయని అయన ఆవేదన వ్యక్తం చేసారు. మోదీ పాలనలో కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఫిబ్రవరి 16న నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్కు పూర్తి మద్దతు తెలిపి పాల్గొంటామని అలాగే మోటార్ వాహన చట్టం సవరణ–2029ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న డ్రైవర్లు, రవాణారంగా కార్మికులు ఒకరోజు సమ్మె చేయాలని బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు.

# 16న సమ్మెను జయప్రదం చేయండి

## క్రీడా గేట్ మీటింగ్‌లో సిఐటియు ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఈనెల 16వ తేదీన జరుగనున్న సమ్మెలో క్రీడా కార్మికుఉలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 16న తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలంటు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హయత్‌నగర్‌లోని క్రీడా సెంటర్ కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ హయత్‌నగర్‌లోని క్రీడలో గత పది సంవత్సరాలకు పైగా కార్మికులు పని చేస్తున్న కూడా వారిని దినసరి కూలీలుగానే గుర్తిస్తున్నారని, రెండు సంవత్సరాలకు పైగా పని చేసిన కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్న కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఆయన తెలిపారు. క్రీడలో రెండు సంవత్సరాలకు పైబడి పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్మికులందరికి ఐడెంటిటి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేసి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలని, రోజు రోజుకు ధరలు పెరిగి ఆహార వస్తువులు, నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్, కిరోసిన్, వంటగ్యాస్‌లపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్యార దర్శన్, రావుల రాజు, పి. యాదగిరి, టి లావణ్య, అలివేలు, దానయ్య, చిలకమ్మ, డి సత్తయ్య, నాగయ్య, శ్రీ రాములు, నాగమణి, ఆంజనేయులు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఏనాడైనా పూలే చిత్రపటానికి పూలమాల వేసిందా

**● ధర్నా చౌక్‌ను నిషేధించిన కుటుంబానికి ధర్నా చేసే హక్కు లేదు ● తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి గత పది సంవత్సరాలలో ప్రజా ప్రతినిధిగా ఉన్న కవిత పూలమాల వేసిన దాఖలాలు లేవని అన్నారు. కానీ అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేస్తానని ప్రకటించడం విడ్డూరంగా ఉందని తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బషీర్బాగులోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్వకుంట్ల కవిత కు బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని పూలే ,అధికారం కోల్పోయిన తర్వాత గుర్తుకు రావడం అవకాశవాద రాజకీయానికి పరాకాష్ట అని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని ప్రజలను కన్ఫ్యూజ్ చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ దర్శకత్వంలో ఈ నాటకానికి తరలిపిందని చెప్పారు. ఉద్యమ సమయంలో ఎన్నో ధర్నాలు నిర్వహించిన ధర్మాచౌక్ నీ , కెసిఆర్ అధికారంలోకి రాగానే ఎత్తివేసి ప్రజల హక్కులను హరించిన విషయం గుర్తించాలని అన్నారు. ధర్నా చౌక్ లో ధర్నా చేయడానికి ముందు, తన తండ్రి ధర్మా చౌకుని రద్దు చేయడం తప్పిదమని ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు పోలీస్ అధికారులు అనుమతి ఇవ్వకూడదని, బీసీలు ఈ ధర్నకు దూరంగా ఉండాలని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జాకు కన్వీనర్ రామగిరి ప్రకాష్, జర్నలిస్ట్ దొమ్మాట వెంకన్న, ఉద్యమకారుడు సుధాకర్, ఉస్మానియా జేఏసీ కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డికి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మయూరి నగర్ లోని ఆశ్రీ అనాధ శరణాలయంలో కేక్ కట్ చేసి, పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రాము, శ్రీకాంత్, రమేష్, యుగంధర్, యాదగిరి, మహేష్, సురేష్, శ్రావణ్, కార్తిక్, నాని, శివ, మేయర్ అభిమానులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మార్గదర్శకంగా ఉండవలసిన

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రౌడీలుగా వ్యవహరిస్తున్నారు

**కె.పి.విశాల్ గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ల కుండా, ప్రజా సమస్యలని సంక్షేమ పథకాలని ప్రజావాణికి వదిలేసి, ప్రజలకు మార్గదర్శకంగా ఉండవలసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రౌడీలుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, నేడు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ఒక పోలీస్ అధికారిని దూషిస్తూ, దాడులకు పాల్పడడం అమానుషమని ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని కె.పి.విశాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మార్గదర్శకంగా ఉండవలసిన ప్రజాప్రతినిధులే సహనం కోల్పోయి, అధికార దర్పణంతో ఓ పోలీస్ అధికారిని దూషిస్తూ, దాడులు చేసేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే పై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద తీరుకు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, గతంలో కూడా ఒక టీవీ ఛానల్ డిబేట్ లో బిజెపి నాయకుని పై దాడి చేయడం ప్రజలందరూ చూడడం జరిగిందన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే నా గెలిపించుకున్నామని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, త్వరలోనే ఇలాంటి ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజా ఆకాంక్షలు నెరవేర్చకపోగా, రాష్ట్రాన్ని నాశనం చేసిందని, అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ స్థాయిని మరిచి అవాకులు చవాకులు చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు, ప్రజలు బుద్ధి చెప్పినా మారటం లేదు, ఇకనైనా మారకపోతే త్వరలోనే కాంగ్రెస్ కార్యకర్తలే బుద్ధి చెప్తారని అన్నారు.

## నామ్స్‌టెక్ ఫ్యాషన్ షో 2024
## వర్ధమాన డిజైనర్లచే అద్భుతమైన డిజైన్లు



మాదాపూర్,మేజర్ న్యూస్ : నామ్‌సంచ్ కళాశాల, ఒక ప్రముఖ దేశంగా ఫిబ్రవరి 9నశుక్రవారం ఎన్ కన్వెన్షన్లో వార్షిక ఫ్యాషన్ షోను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాండ్ ఫ్యాషన్ ఈవెంట్ సస్టైనబిలిటీ రఫ్ ఇన్వెంటివ్ సర్ఫేస్ టెక్స్చర్స్ అనే థీమ్ ఆధారంగా 200+ డిజైనర్లచే 1000 డిజైన్లను ప్రదర్శించింది. హామ్స్టెక్ యొక్క ఫ్యాషన్ డిజైన్ ప్రోగ్రామ్లో డాస్ ప్రాడ్యుయేట్ చేయబడింది. సుమారు 3 దశాబ్దాలుగా, ఈ వార్షిక ఈవెంట్ విద్యార్థులు తమ సృాఎజనాత్మకతను ప్రదర్శించడానికి సరైన వేదికగా పనిచేసింది.



## జిఓ నెం. 317ను సవరించి నర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: జి.ఓ.317ను సవరించి, నర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వంకు బాధిత నర్సింగ్ ఉద్యోగులు తమ బాధను మొరపెట్టుకుంటున్నారు. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రాపోలు శేఖర్,సురోజు,మమతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 317 జి.ఓ. ద్వారా తాము స్థానికతను కోల్పోయి కుటుంబానికి ఎంతో దూరంగా గడపవల్సి వస్తోందని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. 2021లో సుమారు 2418 మంది నర్సింగ్ ఉద్యోగులుగా నియామకం పొందడం జరిగిందని,వీరిలో సుమారు 700 మంది ఉద్యోగులు స్థానికతను కోల్పోయారని,ఉద్యోగం పొందిన 6నెలలకే 317 జి.ఓ.ను తెచ్చి,గత ప్రభుత్వం సీనియారిటీ పేరుతో తమ స్థానికతను లెక్క చేయకుండా సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంవల్ల తాము కుటుంబానికి దూరంగా బ్రతుకు జీవనాన్ని కొనసాగించవల్సి వస్తోందన్నారు. 317 జి.ఓ.ను సవరించాలని పలుమార్లు గత ప్రభుత్వానికి విన్నవించినప్పటికి ఏమాత్రం స్పందించకపోవడం ఎంతో బాధకరమన్నారు. కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి కోర్టు ఆర్డర్‌కూడా గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. నూతన కాంగ్రెష ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో వెల్లడించిన విధంగా సి.ఎం. ఇచ్చిన హామీ ప్రకారం జి.ఓ.ను సవరించి, తమను స్థానికత ఆధారంగా స్థానిక జోన్లకు ఆలాట్ చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు విన్నవించారు.

# అంబర్‌పేటలో నీటి ఎద్దడిని నివారించాలి

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జె దశరథ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్: అంబర్‌పేట నియోజకవర్గంలో నీటి ఎద్దడిని నివారించాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జె దశరథ్ వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గంలో గత కొన్ని వారాలుగా నీటి ఎద్దడి ఉందని వాటర్ వర్క్ అధికారులకు ఒక పత్రిక ప్రకటనలో అధికారులను అలర్ట్స్ చేశారు. ముఖ్యంగా అంబర్ పేట నియోజకవర్గంలో లోని రెడ్ బిల్డింగ్ పాములబస్తి అదేవిధంగా బుర్జు గల్లి ప్రేమ నగర్ పటేల్ నగర్ అంబర్ పేట తదితర ప్రాంతాలలో వేసవి కాలం రాకున్న నీటి ఎద్దడి రావడం పై విచారించాల్సిన విషయం అని అధికారులను కోరుచున్నాను అధికారులు సమ్వయంతో ప్రజల వద్దకు వచ్చి నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. ఎఫ్ .ఐ.ఐ లకు ఈక్విటీ షేర్ల కేటాయింపును ఆమోదం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్ మరియు కన్స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఎఫ్ఐఐలు/ఎఫ్పిఐలకు 35,00,000 ఈక్విటీ షేర్ల కేటాయింపును ఆమోదించినట్లు ప్రకటించింది. సమూహం ఎంటిటీలు. కంపెనీ ఎఫ్.ఐ.ఐ లకు షేర్లను కేటాయిస్తుంది – వెస్పెరా ఫండ్ లిమిటెడ్., ఏరీస్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్., ఎలారా ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, కిఫ్తార్ ఇన్.ఎల్.ఎల్.సి ఇతర వ్యక్తులు మరియు బాడీ కార్పొరేట్లకు. జనవరి 02, 2024న జరిగిన ఈ.జి.ఎం. లో స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి సూత్రప్రాయంగా ఆమోదం పొందడంతో పాటు కంపెనీ సభ్యుల ఆమోదాన్ని పొందింది. హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల ప్రకృతి దృశ్యంలో ముందంజలో ఉంది, వ్యూహాత్మకంగా అధిక-నాణ్యత మరియు విశ్వసనీయమైన ఇంజనీరింగ్, సేకరణ మరియు నిర్మాణ కాంట్రాక్టు సేవలను అందించడానికి అంకితమైన వ్యాపార నిలువుగా అభివృద్ధి చేయడంలో ముందుంది. దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందిస్తూ, హెచ్.ఎం.పి.ఎల్ పరిశ్రమలో కీలకమైన ఆటగాడిగా వేగంగా ఉద్భవించింది. గత కొన్ని సంవత్సరాలుగా, హెచ్.ఎం.పి.ఎల్ మహారాష్ట్ర స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోసం ఈ.పి.సి మరియు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ఎగ్జిక్యూషన్ మెథడ్స్ రెండింటినీ ఉపయోగించి ప్రముఖ ప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టడం ద్వారా విశేషమైన మైలురాళ్లను సాధించింది. ముఖ్యంగా, కోవిడ్-19 మహమ్మారి సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, 2019లో వాకన్ పాలి హైవే విజయవంతంగా పూర్తి కావడం హెచ్.ఎం.పి.ఎల్ కీలక ఘట్టం. కంపెనీ ప్రతిష్టాత్మకమైన సమృద్ధి ఎక్స్ప్రెస్వే యొక్క ప్యాకేజీ 11ని చేపట్టడం ద్వారా మరియు ఎన్.హెచ్ 48 హైవే ప్రాజెక్ట్కు సహకరించడం ద్వారా తన ఉనికిని మరింత పటిష్టం చేసుకుంది, ప్రాజెక్ట్ అమలులో శ్రేష్ఠతకు నిబద్ధతను ప్రదర్శిస్తుంది.



హోప్ అవార్డ్సు: హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్,అవార్డ్స్ వేడుక 2024 త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. జస్టిస్ బూర్గుల మధుసూదన్‌రావు,డా.ఏ.డేవిడ్ పాల్(హెచ్‌టీయూ,ఛైర్మెన్),డా.పాండు ప్రేమ్‌కుమార్(హెచ్‌టీయూ నేషినల్ డైరెక్టర్),డా.కే.జ్యోతి(హెచ్‌టీయూ డిప్యూటీ డైరెక్టర్) అతిథులుగా హాజరయ్యారు.

## ఏ.పి.సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి మూర్ఖత్వంతో వ్యవహరించడం తగదు-జె. దశరథ్



సిటీబ్యూరో, మేజర్ న్యూస్: ఏ.పి.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన మూర్ఖత్వంతో గతంలో అప్పటి సి.ఎం. నారా చంద్ర బాబునాయుడు రాష్ట్రానికి తీసుకువచ్చిన కంపెనీలపట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడడమేగాక,కంపెనీలకు తగిన అనుమతులుకూడ ఇవ్వక పోవడంతో,రాష్ట్రంలో నిరుద్యోగులు ఉపాధికి నోచుకోలేని దుస్థితి నెలకుందని టి.డి.పి. జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ ఆరోపించారు. శుక్రవారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో తీసుకువచ్చిన కంపెనీల యాజమాన్యాలమీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడమేగాక, కొత్తగా కంపెనీల ఏర్పాటుకు చొరవ తీసుకోకుండా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను మరింత పెంచిన ఘనతకూడ సి.ఎం. జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతుందని,వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే సైకో నియంత పాలనకు అంతం చేసేందుకు నడుంబిస్తున్నారని ఆయన చెప్పారు. ఏ.పి. లో వచ్చిన పెట్టుబడులను వెనక్కి పంపారని,వాటిలో ఏ.ఏ.పి. సింరన్,మాస్టర్ కార్డు, జియో, గూగుల్,జూరిసిమెంట్,జాకీ కంపెనీ, ఫో ఆక్సాన్, హల్లితెక్స్ హెర్స్,హె.బి.ఎస్.బి.,లుల్లూ గ్రూప్స్, టైటాన్ గ్రూప్స్, ప్రాంక్లీన్ టేషన్ ఇన్‌వెస్ట్‌మెంట్ అమరరాజా తదితర కంపెనీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

## తాజ్ కృష్ణలో సూత్ర ప్రదర్శనను ప్రారంభించిన నటి ఆశివినీ శ్రీ బిగ్ బాస్ 7 కంటెస్టెంట్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫ్యాషన్ ప్రియులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్ 'సూత్ర ఎగ్జిబిషన్' హైదరాబాద్లో ఫిబ్రవరి 9 10 తేదీల్లో హైదరాబాద్లోని తాజ్ కృష్ణలో జరగనుంది. సూత్ర ఎగ్జిబిషన్ భారతదేశం నలుమూలల నుండి ఎంపిక చేయబడిన కొన్ని తాజా మరియు కోరుకునే ఉత్సాహభరితమైన డిజైనర్ల ప్రత్యేక సేకరణను నిర్వహిస్తుంది. ఈ డిజైనర్లు ఫిబ్రవరి 9 10 తేదీలలో హైదరాబాద్లోని తాజ్ కృష్ణలో ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు తక్కువ ఖర్చుతో కూడిన తాజా డిజైన్లలో అత్యుత్తమ ఇన్-సీజన్ కలగలుపులను అందిస్తారు. అన్ని కోవిడ్ భద్రతా ప్రోటోకాల్లతో సందర్శకులకు ప్రవేశం ఉచితం. సూత్ర ఎగ్జిబిషన్ దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు, సౌందర్య ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, సువాసనలు, గృహాలంకరణ, బహుమతులు, వినియోగదారు డ్యూరబుల్స్ మొదలైనవాటిని అందిస్తాయి. రాబోయే సీజన్లో వారి వార్డ్రోబ్కి కొన్ని ప్రత్యేకమైన చేర్పులు కోసం చూస్తున్నట్లయితే, సూత్రా ఎగ్జిబిషన్తో తప్పనిసరిగా చెక్ ఇన్ చేయాలి. ముంబై, ఢిల్లీ, కోల్కతా, జైపూర్, పూణే, ఇండోర్, రాయ్పూర్, అహ్మదాబాద్, బెంగళూరు, భోపాల్, సూరత్, పాట్నా, కొల్హాపూర్, బెంగుళూరు, కోయంబత్తూరు, మంగళూరు మరియు అనేక విభిన్న నగరాల నుండి ఫ్యాషన్ మరియు జీవనశైలి బ్రాండ్లు ఈ ప్రత్యేక ఈవెంట్లో పాల్గొంటాయి. ఈ ప్రదర్శన లో వినియోగదారుల కోసం ఐకోనిక్ సృష్టి ,స్వయంవర్,అన్మోల్ జ్యువెలరీ , శ్రీ కలెక్షన్ , సాంప్రదాయ టెంప్టేషన్ ,పాదరక్షలు ,తక్ ప్రింట్లు ,కాన్వి హ్యాండ్లూమ్స్ , ఓం కలెక్షన్సూత్రా అన్ని డిజైనర్ సేకరణలను ఒకే పైకప్పు క్రిందకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. అది చీర, లెహంగా, ఆభరణాలు లేదా బూట్లు అయినా, మా ఎగ్జిబిషన్ వినియోగదారులకు అద్భుతమైన ఎంపికలను అందించడానికి సాంప్రదాయ మరియు ఆధునిక దుస్తులను తీసుకురావడంలో ప్రత్యేకతను అందిస్తుంది. మా ప్రదర్శన భారతీయ వివాహానికి సంబంధించిన ఆనందం, భావోద్వేగాలు మరియు అందాన్ని సూచిస్తుంది.

## హార్టికల్చర్ డిపార్టుమెంట్ డైరెక్టర్ కె. ఆశోక్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: టి.ఎన్.జి.ఓ. యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్ హుస్సేనీ శుక్రవారం హార్టికల్చర్ డిపార్టుమెంట్ డైరెక్టర్‌గా నియమితులు అయిన కె. ఆశోక్‌రెడ్డిని, డిప్యూటీ డైరెక్టర్ (టెక్నికల్) బి. విజయ ప్రసాద్‌లను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ హార్టికల్చర్ శాఖ సేవలు ఎంతో ప్రశంసనీయమని, అశోక్‌రెడ్డి అధ్యక్షతన హార్టికల్చర్ డిపార్టుమెంట్ రానున్న రోజుల్లో మెరుగైన సేవలు అందిస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి కె.శ్రీనివాస్,ఎం. శంకర్,కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,హార్టికల్చర్ యూనిట్ సభ్యులు యూసుఫ్ బిన అలీ దయాని, మహ్మద్ మోయిన్,అహ్మద్ ఖాన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యూఎస్ హెల్త్‌కేర్‌లో రెండు సంవత్సరాల శిక్షణ

SOLUTIONS3X
HEALTHCARE TRAINING AND CONSULTING

హైదరాబాద్ మేజర్ న్యూస్ : సొల్యూషన్స్3 అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ. సొల్యూషన్స్3 యొక్క ముఖ్యఉదేశం మోడల్ విద్యార్థులను అత్యుత్తమ ప్రదర్శన మరియు 95% పరీక్ష లో స్కోర్ వచ్చే విధంగా చూస్తుంది. వేగవంతంగా అభివృద్ధి చెందిన తెలంగాణలోని హైదరాబాద్లో సమీవుల్లా మహమ్మద్ మరియు ముత్తుకుమరన్ గాంధీచే 2022లో స్థాపించబడిన సొల్యూషన్స్3, యూఎస్ ఆరోగ్య సంరక్షణ రంగంలో విశ్వసనీయ శిక్షణా భాగస్వాములలో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. హెల్త్కేర్ ట్రైనింగ్లో ప్రత్యేకత కలిగిన ఈ సంస్థ యూఎస్ హెల్త్కేర్లోని రెండు గ్లోబల్ సర్టిఫికేషన్ బాడీలతో అనుబంధించబడిన ఏకైక శిక్షణా సంస్థగా అవతరించింది – అమెరికన్ అకాడమీ ఆఫ్ ప్రొఫెషనల్ కోడర్స్ మరియు అమెరికన్ హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కేవలం రెండు సంవత్సరాలలో, హెల్త్కేర్ ట్రైనింగ్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో ఒకటిగా తన స్థానాన్ని పదిలపరుచుకుంది. యూఎస్ మరియు భారతదేశంలోని వైద్యులు మరియు ఆసుపత్రుల కోసం సేవలను అందించే 10కి పైగా పెద్ద సంస్థలతో ఏర్పడిన పొత్తులతో, పరిశ్రమలో వ్యూహాత్మక ఆటగాడిగా నిరూపించబడుతోంది .సొల్యూషన్స్3ఎక్స్ని వేరుగా ఉంచేది దాని ప్రత్యేకమైన రిమోట్ ట్రైనింగ్ మోడల్, ఇది భారతదేశంలోని విద్యార్థులకు మాత్రమే కాకుండా సరిహద్దులను దాటి విదేశాల్లో యుఎస్ మరియు మిడిల్ ఈస్ట్కు కూడా చేరుకుంటుంది. ఇటీవలి విజయగాథల్లో -ఆధారిత విద్యార్థి రిమోట్ శిక్షణ పొందిన తర్వాత సిపిసి పరీక్షలో 95% స్కోర్ను సాధించి, ధృవీకరణ పొందిన రెండు వారాల్లోనే ఉద్యోగానికి పొందాడు. భారతదేశంలోని అనేక కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలతో సహకారాన్ని ఏర్పరుచుకుంది, గత రెండేళ్లలో 15 ఏం ఓ యులపై సంతకం చేసింది, విద్యార్థులకు కెరీర్లో పురోగతి మరియు ఉద్యోగ నియామకాలకు భరోసా ఇస్తుంది. ఇంటరాక్టివ్ లెర్నింగ్ మరియు గేమిఫికేషన్ వంటి వినూత్న అభ్యాస పద్ధతులను ఉపయోగించి, సొల్యూషన్స్3ఎక్స్ ఇటీవల 80 మంది విద్యార్థులకు వారి సర్టిఫికేషన్ పరీక్షలను విజయవంతంగా క్లియర్ చేయడంలో సహాయపడింది. అంతేకాకుండా, అర్హతగల విద్యార్థులకు ఉచిత అధునాతన కోర్సులను అందించడంతోపాటు ఉద్యోగ నియామక సహాయంతో విద్య పట్ల వారి నిబద్ధత తెలుపుతుంది.

### ఉచిత వికలాంగుల శిబిరం కార్యక్రమంలో పాల్గొనాలంటూ

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేత



అబిడ్స్ జోన్,మేజర్ న్యూస్: నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన నిర్వహించే ఉచిత వికలాంగుల శిబిరంలో పాల్గొనాలంటూ సంస్థ సలహాదారులు రిథేష్ జాగిర్దార్ శుక్రవారం మాజీ ఏమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్‌నుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## గోవులకు గడ్డిని తినిపించిన భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్:బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు శుక్రవారం ఇమ్లీబన్‌లోని గోశాలలో గోవులకు గడ్డిని తినిపించి ప్రత్యేకంగా పూజించారు. అనంతరం గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు ఎస్.రజినీ,సూర్య శుక్లా, మనోజ్,సునీల్ అగర్వాల్, నరేష్,వీరేందర్ అవస్థీ,అరుణ్ సింగ్ తదితరులు పాల్గొని గోవులకు పూజించారు.